సంక్రాంతి కథల పోటీలో రు. 1500/- ప్రథమ బహుమతి పొందిన కథ

# "అమ్మా రిక్షా కావాలా."

తైలసంస్కారంలేని ఉంగరాలజుట్టు, కోలముఖంలో చురుకైనకళ్ళు, సూదిముక్కు, బండపెదవులు, మెడలో మురికిపట్టినతాడు, దానికి వేళాడుతూ ఏడుకొండలవాడి ప్లాస్టిక్ బిళ్ళ, చిన్నచిన్న బొక్కల బనీను రెండు పెద్ద పేచ్‌లున్న బిగుతు ఆఫ్‌పేంటు. బనిన్నీ, ఫేంటుని కలుపుతూ మురికిపట్టిన నల్లని తోలు బెల్టు. నల్లని ఒళ్ళు. చెప్పులులేని కాళ్ళు. వయసు—ముప్ఫయి మూడేళ్ళు. పేరు నర్సిమ్మ. నరిసిగాడంటారు అంతా!

"రిక్షా తల్లీ రిక్షా"

గోదావరి ఎక్స్‌ప్రెస్ చాలా ఆలస్యంగా వచ్చింది. అందులో ఆశ్చర్యం లేదు. అదేం అద్భుతం కాదు. ఎప్పుడూ వున్న న్యూసెన్సే గాబట్టి పెద్ద బాధాకరమైన విషయం కూడా కాదు. ఆ మాటకొస్తే సీటు, బెర్తు, రిజర్వేషన్....వీటికన్నా ఇదిగో ఈవూర్లో స్టేషన్నించి ఇంటికి వెళ్ళడమే అసలైన బాధ సిసలైన గాథ!

"రిక్షా కావాలేమ్మా"

ప్లాటుఫారం ఎపతం వుం ల్సిన రిక్షా వాడు ప్లాటుఫారం టిక్కట్టు లేనేలేకుంతా ప్లాటుఫారం మీదికి ప్రవేశించి బిలబిల మంటూ రైలు దిగిన జనాన్ని దేవేస్తున్నాడు పచేయత్నంలో. పోటీలో రెండు మూడు చిక్కినట్టు చిక్కి చేజారిపోయేయి. రాశ ఆ క్షణం! ఆశ మరుక్షణం! మళ్ళా ప్రయత్నం సరుగు. పట్టు.

"అమ్మా రిక్షా కావాలా?"

అమ్మని వదిలేలాలేడు రిక్షా నరిసిగాడు. అయమ్మ 'అమ్మ' అంటే అమ్మకాదు. అమ్మమ్మ. నరిసిగాడికి కాదు. ఆమె చెంగు పట్టుకు నడుసున్న చిన్నారి చిట్టికి. ఏడేళ్ళ బూరిబుగ్గల పెద్ద కళ్ళ చిట్టికి.

చిట్టి అమ్మమ్మని పట్టుకు నడుస్తుంటే, అమ్మమ్మ ట్రంకు పెట్టెని పట్టుకు నడుస్తోంది. పెట్టెని మోస్తుంటే చేయిలాగేస్తోంది. పదడుగులు నడిచింది. పెట్టె నేల దించింది. పెట్టెని కుడిచేతినుంచి ఎడమ చేతికి, చిట్టిని ఎడమచేతినుంచి కుడిచేతికి మార్చుకు నడుస్తోంది. మనిషిని చూస్తే అలాంటి బరువుపెట్టెలు పది ఒక్కసారే మోసేయగలదు అనిపిస్తుంది కాని, ఆమె తనవొళ్ళు తనే మోయలేకపోతోంది. ఆమె శరీరం యినపరాయిలా గట్టి వొళ్ళు కాదు. గాలినింపిన బెలూన్‌లా, నీరుపట్టిన వొళ్ళు. నాలుగడుగులు నడిస్తే చాలు కాళ్ళు పొంగుతాయి. ఆమె వయసు యాభై అయిదేళ్ళు! పేరు సోములమ్మ. కాని అంతా డిబ్బమ్మ అంటారు.

"ఎక్కడికమ్మా ఎళ్ళాల?"

వెళ్ళాల్సిన చోటు ఇక్కడా, అక్కడా లేదు. చాలా దూరం. ఆటో అయితే పదో పన్నెండో అడిగే దూరం. బస్సయితే రూపాయి తీసుకుని పదిపైసలు తిరిగిచ్చే దూరం. తను వెళ్ళాల్సిన సిటీబస్సు దొరికే బస్టాండు డిబ్బమ్మకి తెల్సు. ప్లాటుఫారం అంచునుంచి చూస్తే అదిగో. అలదిగో కనిపిస్తోంది. పెట్రోలు బంకు పక్కన నడిస్తే అయిదు నిమిషాలు.

నడిచేయగలదు. తను కాళ్ళు పొంగినా ఖాతరు చేయకుండా. ఈ గుంటపావ, ఆ ట్రంకుపెట్టె లేకుంటే నడిచేసును.

తను వెళ్ళాల్సిన బస్టాండు చెప్పి, చూపించి 'ఎంతిమ్మంటావు' అనడిగింది.

"రెండ్రూపాయి లిప్పించండి."

రిక్షావాళ్ళు అడిగే రేట్లు చూస్తే, సింహాచలం, పెందుర్తి అయినా నడిచిపోవాలని



"రిక్షా ప్రమాణం" అనే నా కథని ప్రథమ బహుమతికి ఎన్నిక చేసిన నిర్ణేతలకు, సంపాదకవర్గానికి నా కృతజ్ఞతలు.

నా గురించి చెప్పుకునేందుకు ఎక్కువగా ఏమీలేదు.

పదేళ్ళనించి అప్పుడప్పుడు కొన్ని కథలు వార, మాస పత్రికల్లో వచ్చేయి. స్వాతిలో ఎక్కువ.

ఆంధ్రప్రభలో "చిత్రం" కథకి, స్వాతిలో "చీకబొళ్ళ" నవలకి బహుమతులు వచ్చేయి. 'చీకబొళ్ళ' విజయం నన్ను భయపెట్టింది. ఆ భయం కలాన్ని పట్టుకోనీయలేదు దరిమిలా ఇద్దరు సాహితీమిత్రుల సన్నిహిత సాహచర్యం... ముఖ్యంగా శ్రీ కాశీపట్నం రామారావు మాస్టారి సాంగత్యం లభించేక (లభించడం నిజంగా నా అదృష్టం) నాలో భయాలు తగ్గడంతోబాటు బాధ్యతలు కూడా తెలుస్తున్నాయి.

ఈ కథ పెద్దలైనవారి మెప్పు పొందగలిగినా, రచయితగా నేను నేర్చుకోవలసింది చాలా వుందనే భావిస్తాను.

—అర్వింద్

# రిక్షాప్రయాణం

## అర్జున్



పిస్తూంది. అది అనిపించడం వరకే! నసిగో. గుణిసో. ముక్కో. మూలిగో వాహనం ఎక్కకుండా వెళ్ళలేం మనం చి:రకి. ఈ నాగరికత ఎలాంటి దూరాన్నయినా నడిచిపోగలమనే సంగతి మనం మర్చిపోయేట్లు చేసింది. మన పూర్వీకులు కాశీకి నడిచి వెళ్ళారంటే తెల్లమొగాలు



వేయడం వేరే సంగతి. పెదవాల్తేరు నుంచి పూర్ణా మార్కెట్టుకి ఏమీ కాకుండా నడిచేసిన వాళ్ళు- సిటీబస్సు కోసం గంటల కొలది వెయిట్ చేసి, నలిగిపోతూ, వేలాడ్డానికే ఇష్టపడుతున్నారిప్పుడు! కాలం!

"ఏటీ రెండడుగుల దూరానికి రెండు రూపాయలా.... అవ్వ! ఏం ఆశరా"


"అదేటి తల్లీ అలాగంటారు. రెండు రూపాయల్కి శేరు నూకలు రాడంలేను."

ఆమె అన్నది వేరు. వాడు చెప్పింది వేరు. కాని రెంటికీ లింకు వుందనేది వాస్తవం.

అంచేతే రిక్షావాడి రేటుబట్టి ఆ పట్నం కాస్ట్ ఆఫ్ లివింగ్ ఏ స్థాయిలో వుందో ఈజీగా చెప్పేయవచ్చంటాడు. ఒకే దూరానికి రిక్షావాడు రాజమండ్రిలో అర్ధరూపాయికి కడ్తాడు. విజయవాడలో ముప్పావలాకి కడ్తాడు. వైజాగులో అర్ధలూ, పావలాలు నైజాన్తా! మూడు రూపాయలవుద్ది. ఇష్టమైతేరా, కష్టమైతే ఫో అంటాడు.

రెండు రూపాయ లివ్వటం దిబ్బమ్మకి తన జరుగుబాటుబట్టి పెద్ద కష్టమేమీ కాదు. కాని కనిపించే ఆ మాత్రం దూరానికే రెండు రూపాయలు అర్పించాలంటే యెవరి మనసైనా ఎలా వొప్పుతుంది?

దిబ్బతనం "సుఖంగా, హాయిగా కష్టబడకుండా బతికేస్తున్నాడు" అనేదానికి సాక్ష్యం సంకేతం. కాని దిబ్బమ్మ కష్ట



ఊయల ముగ్గు చిత్రం: పసుపులేటి లక్ష్మీతులశమ్మ, అమరావతి

జీవి ఆమె కష్టపడి సంపాదించడాన్నే నమ్ముకుంది. ప్రేమిస్తుంది. ఇష్టపడుతుంది. కోరుకుంటుంది. ఏడేళ్ళ క్రిందట జబ్బుపడి ఒళ్ళు వచ్చిందిగాని.... అంతకు ముందు రివటలా లేకపోయినా లావు మాత్రం కాదు.

తను కష్టంచేసి తను బతగ్గలిగింది. పిల్లా, పాపని పెంచగల్గింది కాని ఒక్క పైసా కూడా కూడబెట్టలేకపోయింది. తన శ్రమంతా దోపిడీ చేయబడిందని ఆమెకి తెలీదు. దగాలు. దోపిడీలు.... వీటి అర్థాలు ఇప్పటికీ తనకి సరిగా తెలీవు. తను చేసే పని. కూలిపని. ఎంతో నిక్కచ్చిగా, నిజాయితీగా చేసేది. వూరికే గోళ్లు గిలుకుంటూ వుండడం ఇష్టం వుండేది కాదు. రొడ్డుమీద పేడని కూడా వూరికే పోనిచ్చేది కాదు. పిడకలు పెట్టి అమ్మేది. బొయుగుతో చకచకా గడ్డికోసి గంపలకి గంపలెత్తి అమ్మేది. కాని కూతురికి పావు తులం బంగారం కొనలేకపోయింది.

అయితే ఇప్పుడు అ కూతురు మెడలోనే పది తులాల బంగారం పెట్టగల్గింది. అది తన కష్టంతో కాదు. అదృష్టం వల్ల. తనకి అదృష్టం, రోగం ఒకే సారి వచ్చాయి. అదృష్టంఆసితెచ్చింది. రోగం వంటికి నిరు నెక్కించింది. సోముల మ్మగా ఎవర్కీ తెలీని తను దిబ్బమ్మగా ఆ వూళ్లో ప్రసిద్ధికెక్కింది. తన పెనిమిటి పదిహేనేళ్ళు మిలిటరీలో సేవచేసినందుకు ఐదెకరాల బంజరు పొలం బహూకరించింది ప్రభుత్వం. ఎందుకూ పనికిరాని ఆ భూమి పక్కనే ఐదు వేల మంది పనిచేసే ఫేక్టరీ లేచింది. దాంతో ఆ భూమికి ఎక్కడలేని గిరాకీ వచ్చింది. ఒకఉద్యోగి వచ్చాడు. మీ భూమిని ప్లాటువేసి అధిక లాభానికి అమ్మిపెడతానన్నాడు. అందులో నూటికి 10 రూపాయలు కమిషన్ ఇమ్మన్నాడు. ఆ వ్యవహారాలు తెలీక తన పెనిమిటి అందుకు ఒప్పుకున్నాడు. చివరికి ఆ ఉద్యోగి కమిషన్ డబ్బుతోనే ఇల్లుకట్టేయగల్గేడు. వాడు ఏదో మాయచేశాడని చాలా మంది అంటారుగాని- తనకా లెక్కలు తెలీదు గనక "అవును మాయ చేసే వుంటాడు సచ్చినోడు" అని అనుకోవడం ఆమె ఇష్టపడదు. డబ్బు తమకీ బాగానే వచ్చింది. కమ్మలిల్లు పెంకుటిల్లుగా మారింది. కూతురికి 5 వేల కట్నంతో, 10 తులాల బంగారంతో పెళ్ళిచేసింది.

దిబ్బమ్మకి ఒకటే కూతురు. నలుగురు పిల్లలు పుటపోయేరు. కూతురు అత్తవారింటికి వెళ్ళిపోయేక తనూ, పెనిమిటి ఇద్దరే వుంటున్నారు. ఇప్పటికీ కూర్చుని తినడం ఆమె కిష్టముండదు. తనకిపుడు ఎనిమిది గేదెలున్నాయి. ఆ పాలు కంపెనీ క్వార్టర్స్‌లో వున్న ఉద్యోగస్థులకు పోస్తుంది. పాలు పితకడం కాడ్నించి గేదెల్ని, గేదెలుండే పాకని శుభ్రంచేయడం వర్కూ అంతా తనే చూస్తుంది. తనకి పెనిమిటి చేసేది సాయం మాత్రమే.

తను కూలికెళ్ళిన రోజుల్లో రోజంతా కష్టపడితే రెండు రూపాయలు సంపాయించడం బ్రహ్మాండమైపోయేది. అలాంటిది రిక్షావాడు ఆపాటి దూరానికి రెండు రూపాయలు కావాలంట. అయినా రోజులు మారిపోయేయి. ధరలు మండిపోతున్నాయి. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోతున్నాయన్న బాధతోబాటు బజార్లో పూర్తిగా దొరక్కుండా పోతాయేమోనని భయం.

రిక్షా నరిసిగాడు రెండడిగేడు.

దిబ్బసోముల్మమ్మరూపాయి ఇస్తానంది.

సెటిలుమెంటు రూపాయిన్నరకయింది.

రిక్షావరకు పెట్టె పట్టుకోడానికి నరిసిగాడికివ్వలేదు. ఫర్వాలేదు తనే పట్టుకుంటానంది.

తను వరిగెత్తలేదు. వాడు పెట్టె పట్టుకొని తుర్రున పారిపోతేనో! అమ్మో! ఇంకేమైనా వుందా.

ట్రంకుపెట్టె పైకలా కన్పిస్తోంది గాని.... దాని ఖరీదు పదివేలు!

రిక్షా ఎక్కడమంటే ఒట్టికి చెడ్డ సంతోషంగా వుంది. కాని సీటంతా మామ్మే ఆక్రమించేయడంతో ఏనుగు పక్కన పిల్లిలా నక్కి, నలిగిపోవడంతో ముఖం చిన్నబోయింది.

* * *

దిబ్బమ్మకి రైలు దిగిన కాన్నించీ దాహంగా వుంది. రిక్షాను ఆపించి ఏకొట్టు దగ్గరైనా సోడా తాగుదామనుకుంది. కాని కొట్లు మూసేసి వున్నాయి. పోనీ స్టాండు దగ్గర తాగొచ్చు అనుకుంది.

స్టాండుకొస్తే, స్టాండు దగ్గరా లేవు కొట్లు. పోనీ లేకపోతే లేకపోయింది వెధవ సోడాలూ. బస్సులు వున్నట్టు లేవే. సాండులో పిట్ట మనిషి కూడా లేడు. రెండు కుక్కలు మాత్రం సరదాగా కరుచుకుంటూ, దొర్లుకుంటూ స్టాండుని ఆక్రమించేశాయి. జంక్షనులో హార్బరుకెళ్ళే రోడ్డు కిరువైపులా ఎల్లవేళలా వచ్చివచ్చిగా మెరిసిపోతూ జీవనదులు! ఆ నదుల పైనుంచి వీస్తున్న గాలిమాత్రం ముక్కుల్ని మిరు మూసుకోపోతే- మీ ఖర్మ అంటోంది!

దిబ్బమ్మకి ఎందుకో గాభరా వేసింది. రిక్షా దిగలేదు.

రిక్షావాడు దిగు దిగు అనలేదు

తెల్లబోతూ బెదురు చూపులు చూస్తున్న ఆమె ముఖం చూస్తుంటే నరిసిగాడికి నవ్వొస్తోంది.

వాడికి అంతా తెల్సు కొట్లు లేకపోవడం ఏటో, బస్సులు రాకపోవడం ఏటో తెల్సు. తెల్సు అంతా తెల్సు వాడికి! ఇక్కణించి మళ్ళీ తనే కట్టక తప్పదని, దానికి మళ్ళీ వేరే బేరమని.... పెద్ద ఆశేవుంది వాడికి.

నరిసిగాడు తనకేమీ తెలీనట్టు నడిచి వెళ్ళిపోతున్న ఒకతణ్ణి ఆపి అడిగేడు—

"ఏటిబాబు ఏటయింది? కొట్లూ,బస్సులూ, ఆటోలు....ఏవీఁ లేవేటి? ఏటయ్యింది?"

"ఈ రోజు బందయ్యా బాబు బంద్! ఇంకేం బస్సులు, ఇంకేం కొట్లు, ఇంకేం హోటల్లు! అధిక ధరలకి నిరసనగా బంద్ అని వారం రోజుల్నించి గోల పెడుతున్నారు గదయ్యా" అని వెళ్ళిపోయేడు అతడు.

దిబ్బమ్మ గుండెల్లో రాయి పడింది.

"ఇపుడెందారి దేవుడోయ్"అనుకుంది.

బందుల నుంచి రిక్షావాళ కి మినహాయింపు వుంది. 'రెక్కాడితేగాని, డొక్కనిండని బతుకులు. తొక్కకోనియ్. వాళనెందుకు ఇబ్బందిపెట్టడం' అని వదిలేస్తారు బంద్ నిర్వాహకులు.

ఇపుడా అవకాశం తీసుకుని....బేరం మరో అయిదో, ఆరో కొట్టేయాలని ఆశ పడుతున్నాడు నరిసిగాడు.

అవకాశం వచ్చినపుడు ఎదుటివాణ్ణి శుభ్రంగా దోచేసుకోవడమే (ప్రస్తుతం అమలో వున్న) లోకన్యాయం! అందులో లింగభేదం లేదు. వర్గ భేదం లేదు. 'తప్పు దోచుకోవడం తప్పు. తప్పు' అని వచ్చే ఛాన్సు నుంచి తప్పుకుంటే, తప్పుకున్న వాణ్ణి ఒక వెర్రి వెధవకింద జమకట్టేసి వదిలేస్తున్న రోజులు!

"ఎక్కడ కెళ్లాలమ్మా."

"నాతయ్యపాలెం బాబూ."

"ఏటీ! నాతయ్యపాలెవా!.... అయ్యబాబోయ్ అంతదూరవేఁ!....సరిపోయింది. తను ఏ పోర్టు క్వార్టర్సో, ఏ షిప్‌యార్డో అనుకున్నాడుగాని....ఎక్కడో బి హెచ్. పి.వి. దగ్గరున్న నాతయ్యపాలెవంటే ఎవడు కడాడు... తగలగా, తగలగా ఎలాంటి బేరం తగిలిందిరా బాబూ-"అనుకున్నాడు నరిసిగాడు, చిరాగ్గా.

"బాబూ నీవు రిక్షాకట్టి పున్నెం కట్టుకో నాయినా" ప్రాధేయపూర్వకంగా అంది.

"నాది పెట్రోలు కాత్తల్లీ, రక్తం.... నానంత దూరం రాలేను తల్లీ" అని బుర్ర అడ్డంగా వూపేశాడు.

చుట్టూ చూసింది. చుట్టు పక్కల మరేం రిక్షాలు లేవు. చావుల మదుంకింద నుంచి ఓ పోలీసు వ్యాను వెళిపోతోంది. నేవెల్ బేసుకి ఏదో జీపు పోతోంది. ఎదురుగా స్మశానంలోంచి శవం కాలుస్తున్న పొగ వస్తోంది. కుష్ఠివాడిని ఒక చక్రాలతొట్టెలో లాక్కుపోతున్నాడు ఏ కుష్ఠిలేని పదేళ్ళ బాలుడు—కూలికి!

"అలా గనేయకు బాబు ఎంతకైతే కడతావో అడుగు. అంతేగాని కటననేస్తే మేం చచ్చిపోవాఁ." అంది దిబ్బమ్మ.

నరిసిగాడు తల గోక్కాని, ముఖం అదోలా పెట్టి అన్నాడు. "ఇరవై అవుద్దమ్మా...ఈ రూపాయిన్నరకాక"

కడ్తానన్నాడు అదే సంతోషం అనుకొని "మళ్ళా రూపాయిన్నర యెందుకు. మొత్తం 20 చేసుకో బాబూ" అంది.

"అదేం కుదర్దు" అన్నాడు నరిసిగాడు.

"సరే. పోనియ్ బాబు" అంది దిబ్బమ్మ స్టాండుకి రూపాయిన్నర పోయడానికి గిజగిజ లాడిన దిబ్బమ్మ మరో 20కి వెంటనే వొప్పేసుకుంది. ఒప్పుకోక చస్తుందా!

దిబ్బమ్మ యెంతంటే అంతకి వొప్పేసుకోడంతో-మరో అయిదు యెక్కువ అడిగి వుండాల్సింది. అయ్యయ్యో! అని బాధపడ్డాడు నరిసిగాడు.

ఎండ తీక్షణంగా వుంది.ఇంటికెలా చేరాలనే భయం. కలవరపాటులో తన దాహం సంగతే మర్చిపోయింది. చావులమదుం కిందనుంచి చావుడప్పుల బాజాలతో వూరేగి వస్తోంది ఒక శవం! పాడె వెనకాల పడుతున్న పైసలకోసం నలుగురు దిసమొలకుర్రాళ్ళు పడి కొట్టుకు చస్తున్నారు. స్టేండులోనున్న రెండు కుక్కలు ఆడుతున్న ఆటలు ఆపేసి దీనంగా, భయంకరంగా అరవడం మొదలుపెట్టేయి. దిబ్బమ్మ ఆ కుక్కల అరుపులు భరించలేక ఛీ ఛీ అని కేకలు వేసింది. ఆ కేకలకి కుక్కలు చలించలేదు. రిక్షా కదలడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు మదుం మీద నుంచి రైలు కూత పెట్టింది.

రిక్షాకి పాడె ఎదురు రావడం ఇష్టంలేదు దిబ్బమ్మకి.

గబగబా దాటించేయమంది రిక్షాని.

చిట్టి పెళ్ళి పల్లకీని చూసి ఆనందించినట్టే ఆ పాడెను కూడా క్యూరియస్‌గా, కళ్ళార్పకుండా చూస్తోంది. ఇంటకెలా చేరాలనే భయమేకాదు. ఏ బాధా భయం లేని వరం లాంటి ఎయస్సు ఆ పాపది!

రిక్షా కదులుతుండగా దిబ్బమ్మ మనసులో ఏడుకొండలవాణ్ణి తలచుకుంది.

ఇంటికి క్షేమంగా చేర్చు తండ్రీ. ఈ పసిపిల తో. ఈ ట్రంకు పెట్టెతో నన్ను ఒడ్డుకి పడేయ్ తండ్రీ అని ప్రార్థించింది.

* * *

ధరల పెరుగుదలకి నిరసనగా బంద్ జరుపుతున్నందుకు దిబ్బమ్మ విసుక్కోవడం లేదు. దురదృష్టవశాత్తు బంద్‌కి దొరికిపోయినందుకు తనను తాను నిందించుకుంటోంది.తనలాంటి ఏ ఒక్క వ్యక్తో ఇబ్బందుల పాలవుతారని ప్రజల ఉద్యమాలనే తప్పుపట్టడం తప్పు కాదూ?

జరుగుతున్న బంద్ ధరల పెరుగుదలకే కాదు. క్షీణిస్తున్న శాంతి భద్రతల పరిస్థితికి కూడా నిరసన అని ఆమెకి తెలీదు.

మనిషికి సెక్యూరిటీ అంటూ ఒకటి లేకుండా పోయింది! గుండెమీద చేతులేసుకొని ఎవరూ నిద్ర పోలేకపోతున్నారు, నిర్భయంగా, నిశ్చింతగా వుండలేకపోతున్నారు, ఎక్కడ చూసినా అత్యాచారాలు, అలజడులు, దుర్మార్గాలు, ఇంటి నుంచి బయటకెళ్ళిన పెనిమిటి తిరిగి యింటికి చేరే వరకు ఇలాలికి పీచుపీచు భయం! ఇంట్లో వంటరిగా వున్న తన యిలాలిపై ఏ అత్యాచారాలు సాగుతాయో, ఇంటిపై ఏ రాబందులు వాలేయో-అని అవతల భర్త భయం. బతికే బతుకంతా భయం భయం అయిపోయింది.

ఒంటరిగా ప్రయాణం చేస్తున్న ఆడ మనిషిపై జరిగే అత్యాచారాలకి అంతేలేదు. ఆరేళ్ళ పసిపాపనేకాదు. ఎనభయ్యేళ్ళ

శ్రీకవితా వారి నూతన ప్రచురణలు
ఆంధ్రుల అభిమాన రచయిత్రులు
డా. కె. వి. కృష్ణకుమారి, శ్రీమతి విమలారామం అపూర్వరచనలు
మంచుపూలు - డా. కె. వి. కృష్ణకుమారి .....12-.50
(ఒకేసారి మూడుభాషల్లో వెలువడుతూ పాఠకుల నుద్రూతలూగిస్తున్న ఏకైక నవల)
కలకాలం నిలిచేది - శ్రీమతి విమలారామం..10-50
(కుహానసంస్కారానికి వాస్తవమైన సంస్కారానికి జరుగుతున్న అంతః సంఘర్షణలో ఈనవల శ్రీమతి విమలారామం అపూర్వసృష్టి)
డాక్టర్ తులసీకృష్ణ - సింహప్రసాద్..........9-00
(జనసుధ పత్రికలో సీరియల్ అయిన మేటినవల)
మీకు కావలిసిన పుస్తకాల ధర M.O.పంపండి పోస్టేజి ఉచితం
శ్రీకవితా పబ్లికేషన్స్. మ్యాజియంరోడ్డు, విజయవాడ-2

ముసలమ్మనే మానభంగాలు చేసేస్తున్నారు. బంగారంకోసం చెవుల్ని, ముక్కుల్ని కూడా నిర్దాక్షిణ్యంగా కోసేస్తున్నారు! ఈ పరిస్థితిలో—

ఏ మగతోడు లేకుండా ఒంటరిగా పది మైళ్ళదూరం ప్రయాణం చేస్తోంది దిబ్బమ్మ. కొత్తరోడ్డు టర్నాయి, కాకాని నగర్ దాటేక ఒక్క యిల్లుగాని, పిట్ట మనిషిగాని కనిపించరు నాతయ్యపాలెం చేరేదాక. తన చెవులకి పోగులున్నాయి. ముక్కుకి నత్తు వుంది. మెళ్ళో గొలుసు వుంది. చిట్టి చెవులకి రింగులున్నాయి. అంతే కాదు-బంగారం పెట్టెలో ఎనిమిది తులాలు వుంది.

అల్లుడు చేస్తున్న ఉద్యోగం మానేసి, ఆ బంగారంతో ఏదో వ్యాపారం చేస్తానంటున్నాడు. కూతురికది ఇష్టంలేక, మొగుడెక్కడ బంగారం లాగేసుకుంటాడోనని.... అప్పటికే రెండు తులాలు ఆర్పేశాడు. తల్లి చేతికిచ్చేసి నీ దగ్గరే వుంచమ్మా అంది. తీసుకు వెళ్ళిపో అమ్మా అంది. తీసుకుపోతోంది తను. బంగారం మోసుకెళ్ళడం ఇంత ఇబ్బందని అనుకోలేదు సిటీబస్సే వుంటే ఇబ్బందే అన్పించకపోను!

ఎండ నిప్పులు చెరుగుతోంది. రోడ్డు మీద తారు మెత్తగా కరుగుతోంది. ఎక్కడో ఇళ్ళంటుకున్నట్టున్నాయి ఫైర్ సర్వీస్ లారీలు గణగణ గంటల చప్పుడుతో తాపీగా పోతున్నాయి! రోడ్డు కిరువైపుల ఉన్న దుకాణాలు మూసేసి వున్నాయి. మెడికల్ షాపువాడు నా దుకాణంకేం ఫర్వాలేదు- అని ధైర్యంగా తెరిచే వుంచాడు. ఒకటీ, రెండుచోట్ల కొద్దిగా తలుపులు తెరిచి తొందర తొందరగా, భయం భయంగా అమ్మకాలు చేస్తున్నారు. బంద్‌తోపాటు భీకరమైన ఎండ కాస్తుండటంచేత రోడ్డుమీద జనంలేరు. అక్కడక్కడ పోలీసులు లాటీలు, తుపాకులతో వున్నారు. అయిదు నిమిషాల క్రితమే కర్ఫ్యూ సడలించి 144 సెక్షను పెట్టినట్టు నిస్తేజంగా వుంది రోడ్డు.

దిబ్బమ్మకి బెంగగా, గాభరాగా వుంది.

రిక్షా వెళ్తుంటే దిబ్బమ్మకి పెడితల్లమ్మ గుడి తగిలింది. నరిసిగాడి చేతిలో పావలా పెట్టి బాబూ ఆయమ్మ హుండీలో వేసిరా బాబూ అంది. తర్వాత రామ మందిరం తగిలింది. రిక్షాలోంచే దండం పెట్టుకుంది. రిక్షా అప్ ఎక్కేక ముత్యాలమ్మ గుడి.... తను లెంపలు వాయించుకుని దండం పెట్టింది. శివకోవెల! తనేకాక చిట్టిచేత దండం పెట్టించింది... రోడ్డుకి తగిలిన దేవుళ్ళని, దేవతలనీ సురక్షితంగా ఇంటికి చేర్చమని ప్రార్థించింది.

రిక్షా ఎక్కిన కాణ్ణించి ఆపకుండా ఏవేవో పిచ్చి పిచ్చి ప్రశ్నలు వేసి వేధిస్తోంది మామ్మని చిట్టి! సాధ్యమైనంత వరకూ చిరాకు పడకుండా పిల్ల యక్ష ప్రశ్నలకి సమాధానం చెబుతోంది దిబ్బమ్మ.

రిక్షా కీచు కీచుమని వెళ్తోంది. స్పీడు లేదు నరిసిగాడు హుషారుగా పెడలు వేసినప్పటికీ చక్రాలు సరిగా పరుగు తీయడంలేదు. డొక్కు రిక్షా! పోనీ డొక్కుకైనా ఏనాడైనా ఆయిలింగ్ చేసిన పాపానికి పోతేనా?

గట్టిగా పెడలు వేస్తున్నప్పుడు చైను ఫట్ ఫట్ మంటోంది. వాడికి దిబ్బమ్మనెక్కించుకొని రిక్షాతొక్కడం - నడుం మీద వంద కేజీల బియ్యంబస్తాని వేసుకు మోస్తున్నట్టే వుంది.

రోడ్డంతా ఎగుబోటు!

మరిక పెడలు వేయడం కష్టమయి "దీనమ్మ" అని కిందకి దిగేడు. కాళ్ళు చుర్రుమంటున్నాయి. తారు చురకలు పెడుతోంది. ఎడమచేయి హేండిలుమీద వేసి, కుడిచేయి వెనుక ఐరన్ స్టాండుమీద వేసి బలంగా లాగుతున్నాడు. తన శక్తినంతా కూడదీసి వంగొని లాగుతుంటే తనకి ముందు చక్రం మూడు చక్రాల్లా కన్పిస్తోంది. కళ్ళమీద చమటపడి మసక కమ్మేస్తోంది. మోచేతి బనీనుకి ముఖం తుడుచుకుంటూ రిక్షాని ముందుకి పోనిస్తున్నాడు. నుదిటిమీద చెమటబొట్లు రోడ్డుపై పడి నెత్తురు చుక్కల్లా ఇంకిపోతున్నాయి.

రిక్షాకి అడ్డంగా గజ్జికుక్క వచ్చింది. 'ఛత్తిరీ.. నీయమ్మ' అని దాన్ని ఒక్క తాపు తన్నేడు. అది కుయ్యి కుయ్యిమని పరిగెట్టింది. రిక్షాని అంత కష్టంగా లాగుతున్నప్పుడు నరిసిగాడి కెంతో కసిగా, కచ్చగా వుంటుంది. ఆ కసి, కచ్చ ఎవరి మీదో తెలీదు. ఆ సమయంలో కుక్కేకాదు లారీ, రిక్షా, మనిషి ... ఏది అడ్డొచ్చినా, ఎవరు అడ్డొచ్చినా ఎగిరిపోయి బూతులు అందుకుంటాడు.

ఇంకా సగం దూరమైనా రాలేదు గంటసేపు తొక్కితే! ఛత్తిరి.. 20 రూపాయలకి కక్కుర్తి పడిపోయి తొక్కలేని దూరానికి ఒప్పుకున్నాను అంతాఎగబాటు. ఎదురుగాలి. మిట్టమధ్యాహ్నంకూర్చున్నది దిబ్బది! రిక్షా డొక్కుది! ఏదైనా రిక్షాకి తన బేరం అప్పగించేసి తప్పుకుంటే బాగుణ్ణు అనిపిస్తోంది. ఎడారిలోంచి అడివిలోకెళ్ళడానికి తనుకాబట్టి ఒప్పేసుకున్నాడుగాని బుద్ధీ, బుర్రావున్న ఏ రిక్షానా కొడుకు కట్టడు, కట్టడు-అనుకున్నాడు నరిసిగాడు.

ఉగయం కొట్టిన గిన్నెడు చద్దన్నం ఏ మూలకెళ్ళిపోయిందో.... లోన పేగుల్ని ఎలకలు కొరికేస్తున్నాయి.

దిబ్బమ్మకి చెమటలో తడిసిన వాడి కండలు యినప దిమ్మలా కన్పిస్తున్నాయి. చేతులపై నరాలు పచ్చగా పొంగేయి. పొట్టి నిక్కరులోంచి తొడలు, పిక్కలు రాళ్ళలా కన్పిస్తున్నాయి. బనీను వీపుకి అంటుకుపోయింది- గోడకి పోస్టరు అంటించినట్టు. బనీను మీద కన్నాలు అయిదు లెక్కపెట్టింది చిట్టి.

చిన్న కొండలావున్న కొత్తరోడ్డు మదుం దాటేటప్పటికి పన్నెండు సైరను వూదింది. రిక్షా సింహాచలంరోడ్డుదాటి NH5 రోడ్డులో వున్నపుడు, మదుంకింద వంకర వంకరగా తిరిగివున్న పట్టాలు పాదరసం పరుగు తీస్తున్న గొట్టాల్లా వున్నాయి. తాగేసో లేక మూర్ఛపోయో ఒకడు పక్కన పడివున్నాడు ఆ మదుం దగ్గర అర్బన్ ఏరియా దాటి రూరల్ ఏరియాలోకి వెళ్ళిపోతున్నవారికి మున్సిపాలిటీ 'థాంక్యూ' అని బోర్డుకట్టి చెబుతోంది!

రిక్షా బ్రిడ్జి నెక్కడం ఎంత కష్టమయిందో. దిగడం అంత ఈజీగా వుంది. కాని ఈదురుగాలి అటకాయిస్తునే వుంది.

ఇక యెదురుగా ఎడారి. రోడ్డుపక్కన ఒక యిల్లు లేకపోతే పోనీ, నీడనిచ్చే ఒక చెట్టుకూడా లేదు. అంతా డ్రయ్ ఏరియా. ఈ ఎడారిలో గంటసేపు ఈదుకెళ్తేగాని నాతయ్యపాలెం అంచులు దొరకవు.

చిట్టి సీటులో ఒద్దికగా కూచోకుండా నించొని, పెట్టె తొక్కి, అటు కదిలి ఇటు కదిలి స్టాండు పట్టుకు వూగి ఎంత అల్లరి చేసినా భరించింది దిబ్బమ్మ. అడిగిన లక్ష యక్ష ప్రశ్నలకి జవాబులూ ఇచ్చింది. చిట్టిది పట్టిందేపట్టు దాహం, ఆకలి అనడంలేదు. అదే చాలు అనుకుంటోంది. నెమ్మదిగా ఇంటిదాక ఓపికపడితే ఏదైనా గబగబా వండి పడెయ్యొచ్చు.

కాని అనుకున్నట్టు జరగలేదు. ఆకలేస్తోందని రాగం తీయడం మొదలెట్టింది. ఎంత నచ్చజెప్పినా ఎన్ని మాయ మాటలు ఆడినా వినిపించుకోలేదు. పోనీ ఏదైనా కొని పెడదామన్నా గడ్డి తప్ప ఎక్కడా ఏమీలేదు. అయిదు నిమిషాలు నచ్చజెప్పి చూసి విసిగి వీపుమీద రెండు బాదులు బాదింది నెత్తిమీన రెండు మొట్టికాయలు మొట్టింది.

చిట్టి గొప్ప మాటకారి. చిట్టి చేత ఏవేవో మాట్లాడించుకుని వినడం, మురిసిపోడం దిబ్బమ్మ కిష్టం. స్కూలు సెలవలివ్వడంతో చిట్టిని వెంటేసుకు వచ్చింది.

ఎప్పుడూ కొటని మామ్మ కొట్టడంతో చిటికి కోపం. రోషం వచ్చింది.

"నీ జట్టు పీస్.... నీవు నాకొద్దు. మా అమ్మకాడికెళిపోతాను" అంది.

"ఎళ్ళిపోయే సిగురు గుంట?.........
ఒవుల్నే బెదిరిస్తావు".

"అవుతే నన్ను దిగబెటేయి మా ఇంటికి."

"ఆ! నాకు పట్టింది బాధ!" అంది ఒళ్లు మండి. అంత మంటలోనూ మనవరాలితో వాదన సరదాగా వున్నట్టుంది దిబ్బమ్మకి.

"నాకెం బయ్యమేటి? నె నెళ్ళి పోగల్లు"

"పో అయితే."

"డబ్బులియ్యి."

"తొంగుడున్నాయి!"

డబ్బులు తొంగుదోడమేవిటో చిట్టికి అర్థం కాలేదు. మొత్తానికి డబ్బులివ్వనంటుందని అర్థమయ్యింది.

"అవుతే మా నగలిచ్చేసేయ్."

"ఎం నగలు! మి బాబు సంపాయించేడా? మీ యమ్మ సంపాయించిందా?"

"అదేంకాదు... మా అమ్మవి. ఇచ్చేయ్" రోషంగా మామ్మ గుండెలమీద గుద్దుతూ అంద.

మనవరాలితో అలా గుండెలమీద గుద్దించుకోవడం సరదాగానే వున్నట్టుంది దిబ్బమ్మకి.

"ఇస్తానా. లేదా?"

"తాచ్చొడుతున్నాయి అచ్చోరం సంతలో."


సంతలో తచ్చొడ్డం ఏమిటో అర్థం కాక—"అదేంకాదు. నాకు తెల్సు. ఇగో ఈ పెటెలో వున్నాయి మా అమ్మనగలు" తెలియజేసింది గొప్పగా.

దెబ్బతో దిబ్బమ్మకి మురిసిపోతున్న మనవరాలి ముచ్చటా, గిచ్చటా ఎగిరిపోయేయి ఆమె గుండెలు ఒక నిమిషం పాటు కొట్టుకోవడం మర్చిపోయేయి.

రిక్షావాడు వినేశాడు ... వినేశాడు. అవును వినేశాడు. అమ్మనాయినో ఇంకేం వుంది.. అదిగో రిక్షా ఆపేశాడు.... ఎంతపనిచేశావే గుంటా! ఇంకేంవుంది.... అయిపోయింది అంతా అయిపోయింది దేవుడోయ్... అయిపోయింది.... పెట్టె లంకించుకుపోతాడు... ఇక నేనేం చేతును దేవుడోయ్....

చిటిని శుభ్రంగా రెండు చేతుల్తోమొత్తేసింది- "చావుగుంట-చావు" అంటూ నరిసిగాడు రిక్షాని ఆపేడు!

రోడ్డుకి ఎడమవైపున పచ్చ పచ్చగా మెరిసిపోతూ పొలాలు ఆ పచ్చని పొలం పక్కనే గాలివాన తుప్పలు, తుమ్మచెట్లతో నిండిపోయిన బీడునేల. కాళ్ళూ, చేతులు.



శంఖుల ముగ్గు చిత్రం : పసుపులేటి లక్ష్మీతులశమ్మ, అమరావతి

ముక్కూ, ముఖం చెక్కేసినట్టున్న – తవ్వినంత తవ్వి వదిలేసిన మొండికొండ! విశాలంగా లేని ఏరోడ్రోములో పెద్దపక్షి ఏదో వాలినట్టు విశ్రాంతి తీసుకుంటున్న విమానం! రోడ్డు కిరువైపుల... కాస్త దూరంలో దట్టంగా పెరిగిన సరివిడి తోట ఆకాశం అంచుల్ని వంకరటింకరగా కత్తిరించినట్టు చుట్టూ కొండలు. కొండలు! సింహాచలం కొండ వెండి జరీ తలపాగ చుట్టుకున్నట్టు శిఖరాన్ని చుంబిస్తూ తెల్ల మబ్బులు! చెట్లు, తుప్పలు, రాళ్ళగుట్టల మధ్య నుంచి కొండచిలువలా పాకుతూ రైలు.... చిటి అంత ఏడుపులోనూ రైలుని దీక్షగా కళ్ళార్పకుండా చూస్తోంది.

"ఎందుకు తలీ. పిల్లనలా బాదేస్తావు" అన్నాడు నరిసిగాడు.

దగ్గరకొచ్చేడు. ఒక చేయి పెట్టెమీద వేశాడు.

"అమ్మా. కొద్దిగ లేస్తారా?"

తనని దింపేసి రిక్షాలో పిల్లని, పెట్టెనీ పట్టుకు ఉడాయించేసాడా.

చిట్టిని ట్రంకు పెట్టెమీద నించోబెటేడు.

"మిమ్మల్నేనమ్మా... కొద్దిగ లెగండి"

దిగకపోతే తోసేస్తాడేమో.

"దిబ్బమ్మ రిక్షా దిగింది. నరిసిగాడు సీటుని పక్కకి తప్పించేడు. బల్లచెక్కను తీసేడు. చిన్న అరలా వుంది. అందులో మాసిన గుడ్డ పీలికలు, స్పైడు కర్టెన్లు వున్నాయి. చేత్తో లోపల దేవుతున్నాడు.

కత్తిగాని తీస్తాడా!....వణికిపోతోంది దిబ్బమ్మ.

చివరకి దొరికింది చేతికి. అది జామికాయ!

జామికాయ చిట్టి చేతిలోపెటి, బల్ల చెక్కను సర్ది, సీటువేసి, దానిమీద ఒక చరుపు చరిసి.... "కూర్చోండమ్మా" అన్నాడు దిబ్బమ్మని.

దిబ్బమ్మ నిట్టూర్చి, గుండెలమీంచి చేతులు తీసేసింది. రిక్షా యెక్కింది.

చిట్టి ఏడుపు ఆపింది.

రిక్షా కదిలింది. రిక్షావాడు యిచ్చిన జాంకాయ దగ్గర అంత బంగారం తీసుకట్టుగా, విలువ లేనిదిగా అన్పించింది దిబ్బమ్మకి

* * *

ఈదురు గాలికి రిక్షా కదలడం లేదు. అయిదు నిమిషాలకి రిక్షా పది గజాల దూరమెళ్ళడం గగనమవుతోంది. గాలి బొయ్ బొయ్ మని రాక్షస చప్పుడు చేస్తోంది. రిక్షాటాపు టప్‌టప్‌మని కొట్టుకుంటోంది. ఎదురుగా సైకిల్ తొక్కకుండా, పెడలు వేయకుండా, హేండిల్ మీద చేతులు వదిలేసి మరీ ఫోజుగా వస్తున్నాడొకడు.

మేఘాలు చెదిరి పీలికలై ఎగిరి పోతున్నాయి! సూర్యుడు, గాలి పోటీపడి ఎవరి ప్రతాపం వాళ్ళు చూపిసున్నట్టు.... తీవ్రమైన ఎండ! వడగాల్పులు కొడుతూ

1970 వరకు 28 నవలలు, 4 అనువాద గ్రంథాలు వ్రాసిన ప్రసిద్ధ రచయిత
రావి శ్రీమన్నారాయణ, M.A.,
10 సంవత్సరాల తరువాత రచించిన సాంఘిక నవల
"యువరాజు"
అసాధారణమైన ఇతి వృత్తం....
అనుపమానమైన గెటప్.....
అన్ని వివరాలు వున్న FREE BROCHURE కోసం వ్రాయండి.
PHONE: 445232
VARALAKSHMI PUBLICATIONS
11-2nd STREET,
Dr. B. N. REDDY ROAD,
MADRAS-600017.

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ వైద్యం!

దురభ్యాసములకులోనై దాంపత్య సౌఖ్యంపొందలేనివారు, హెర్నియా. చర్మవ్యాధులకు పోస్టు ద్వారావరిబీజము(బుడ్డ). మూత్రవ్యాధులు, ఇస్నోఫీలియా, దమ్ము, ఉబ్బసమునకు ఆపరేషన్‌లేకుండ రండి.
డా॥ దేవర,
5/1, బ్రాడిపేట, గుంటూరు-2
బ్రాంచి: మార్వాడి గుడివద్ద, తెనాలి. ఫోన్: 551



Phone No. 36 Resi. 361
Mafatlal Group of Mills
అన్నవరపు బ్రదర్సు
తెనాలి

ఈదురుగాలి! ఒకొక్కసారి ఆ గాలికి రిక్షా తట్టుకోలేక ఒక మిల్లీమీటరైన ముందుకెళ్ళడం కాదు. వెనక్కి వెళిపోతోంది. వడగాలి కొడ్తున్న చెంప దెబ్బలకి సరివిడి చెట్లు గిజగిజలాడిపోతున్నాయి.

నరిసిగాడికి కొండ ఎక్కుతున్నట్టుగా వుంది. ఎక్కలేక పోతున్నాడు కొండ. ఎక్కాలి. అదిగో కనిపిస్తోంది శిఖరం.... అందుకోవాలి ఈదురు గాలితో యుద్ధం చేసున్నాడు నరిసిగాడు.

మధ్యలో విశ్రాంతి తీసుకోడానికి చెట్టు నీడ ఒక దగ్గర కాపోతే ఒక దగ్గరైనా లేదు. నాలిక పిడచకట్టుకు పోతోంది. కాళ్ళూ, చేతులూ లాగేసున్నాయి. తేలిపోతున్నాయి. కళ్ళు తిరిగిపోతున్నాయి. శ్వాస తీయడానికి ఉక్కిరి బిక్కిరి అయిపోయున్నాడు.

'ఇక రిక్సా నడపలేను తల్లి.... ఎలా గెల్తావో ఎల్లెమ్మ. ఇక నా తరంకాదు. ఏ డబ్బులూ వద్దుగాని తల్లీ ఇకనే తొక్కలేనమ్మ' అని అనేయాలనిపిసోంది.

రిక్షా ఆపేశాడు. రిక్షా వెనక్కి వెళ్ళిపోతోంది. రాయి తీసి వెనక చక్రానికి అడ్డంగా పెట్టేడు.

రిక్షా వదిలేసి రోడ్డు దిగిపోతున్న రిక్షావాడికేసి గాభరాగా చూసింది దిబ్బమ్మ.

నరిసిగాడు తాగినవాడిలా జోగుతూ మదుంకేసి నడిచేడు.

మూత్ర విసర్జనకా! దిబ్బమ్మకి అటు వైపు చూడాలో, చూడకూడదో తెలియకుంటోంది.

మదుం కిందనుంచి ఏరు పారుతోంది. నీళ్ళు తేటగా వున్నాయి. కింద తెల్లటి ఇసుక స్పష్టంగా కనిపిస్తోంది. తళుకులీనుతోంది!

నరిసిగాడిని చూసి భయపడి రెండు కప్పలు నీటిలోకి గంతేశాయి.

ఆదమరచి నిద్రపోతున్న తల్లి వక్షం మీదకి... ఆకలేయగానే గబగబా ఒంగురుకుంటూ వచ్చి అమాంతంగా పడిపోయి పాలుకుడిచే పసిపాపలా - నరిసిగాడు అతి నెమ్మదిగాపారుతున్న ఆ ఏరులో అడ్డంగా పడిపోయేడు - బొడ్డు వరకు మాత్రమే నీరు తగిలేలా, నిక్కరు తడవకుండా. ముఖానికి చేతులతో నీరుతీసి దబదబా కొట్టుకున్నాడు. దోసిళ్ళో పట్టుకు నీళ్ళుతాగేడు. తర్వాత చేతులతో కాకుండా ఏకంగా నోరుపెట్టే తాగేడు. చెమటకి పూర్తిగా తడిసిన తువ్వాలుని నీటిలోముంచి కాళ్ళు, చేతులు తుడుచుకున్నాడు. బనీను తీసి పిండుకొని మళ్ళీ వేసేసుకున్నాడు. కొంత ప్రాణం లేచివచ్చింది.

పక్కనే వున్న పొదల్లోకి వెళ్ళి రెండు పెద్ద ఆకులు తెచ్చేడు. ఆ రెండు ఆకులని కోన ఆకారంలో చుట్టి నీళ్ల పట్టుకొచ్చి దిబ్బమ్మకిచ్చేడు. నీళ్లు ఆమె రెండు గుక్కలు తాగి మిగతాది ముఖంమీద దిమ్మరించుకుంది. చిట్టి అప్పటికే మామ్మఒడిలో నిద్రపోతోంది! లేకుంటే చిటిని తీసుకెళ్ళి నీళ్ళు తాగిద్దామనుకున్నాడు.

ఆగిపోయిన స్కూటరు. రిజర్వులో వున్న పెట్రోలుతో ముందుకు కదిలినట్టు- రిక్షా కదిలింది. మదుందాటేక రోడ్డు ఎడమకి తిరగడంతో ఎదురుగాలి దురుసుతనం తగ్గింది. సరివిడి చెట్లు ఎండలో ఆడుతున్న అల్లరిపల్లల్లాగోలచేసున్నాయి. పచ్చని చేను విరగబడి అటూ, ఇటూ వూగుతోంది. తాటిచెట్టు పై నుంచి కిందకి మట్టపడింది. మట్ట చప్పుడికి ఉడుత జడిచి తుర్రుమంది. రాయిమీద నిలబడి తొండ వస్తున్న రిక్షాని నిక్కి నిక్కి చూసోంది.

రిక్షాకి ఎదురుగా.... కాస్త దూరంలో కొండమీదున్న గుడి అందంగా కనిపిస్తోంది.

గుడికన్న ముందే నాతయ్యపాలెం తగులుంది.

'వూరుఅదిగో వచ్చేసింది. వచ్చేసింది' అన్నదే వూపిరై రిక్షా ముందుకుపోతోంది.

* * *

నాతయ్యపాలెం రిక్షాని చిరునవ్వుతో ఆహ్వానించింది.

'ఎయమ్మ. రెండు గంటలపాటు నన్ను చంపినావుగదే' అనుకున్నాడు నరిసిగాడు. వూరి ఆహ్వానాన్ని మన్నిస్తూ! ఇంచుమించు ఒకే దగ్గరవున్న మూడు బ్రాందీ కొట్లని చూసి వూరు బాగానే వుందే అనున్నాడు. ఎక్కడి నుంచో మంచి పాత పాటని తెరలు. తెరలుగా మోసుకొసూంది గాలి

రోడ్డుకి కుడివైపున రెండిళ్ళ అవతల వున్న ఇల్లే దిబ్బమ్మ ఇల్లు. తిన్నగా ఇంటి దగ్గరే ఆగింది రిక్షా.

తనవూరునీ, వూళ్ళో తనఇల్లునీ చూడగానే దిబ్బమ్మకి కన్నతల్లిని కావలించుకున్నంత ఆనందమైపోయింది. గోదావరి పొంగిపొరలి వూరుని ముంచేస్తుంటే.... తనని రక్షించి. పడవ ఎక్కించి ఒడ్డుకి దింపిన తమ్ముడిలా కన్పించాడు నరిసిగాడు.

దిబ్బమ్మ చిట్టిని ఎత్తుకుని దిగింది.

రిక్షా నరిసిగాడు పెడైని పట్టుకున్నాడు. 'అమ్మో!' అనుకొని నవ్వుకుంది! పాడు మనిషిని! ఏ పాపం యెరుగని రిక్షావాణ్ణి యేవేవో అనుమానాలతో వూహించుకొని భయపడినందుకు సిగ్గుపడింది. కాని ఆ పరి

స్థితిలో భయం సహజం అన్నది ఆమె గుర్తించడంలేదు!

డబ్బమ్మని చూడగానే డబ్బమ్మ మొగుడు ముఖం దిబ్బరొట్టంతయిపోయి గేటుతెరిడు క కూ చ్ఛని కునుకు పాట్లు పడితున గెటె సం ష తో చెపులు వూపె .
మంచం వేసి. దు ఏ
మొగుడు. నడికున్న సి చి
వేసింది డిబ్బమ్మ

నరిసిగాడు పె వర లో వాడగా. గోడపక్కనపెటి. బయటకొచ్చి నిలబడ్డాడు తువ్వాలు తీసుకుని ముఖం. చేతులు తుడుచుకుంటున్నాడు.

చెంబుడు నీళ్ళు తెచ్చితాగమని ఇచ్చింది. చెంబు ఎత్తిపెటి గుటుక్. గుటుక్ మని నీళ్ళన్ని తాగేశాడు. "ఇంకా కావాలా" అనడిగింది చాలన్నాడు "ఇక వెళా నమ్మా" అనా డు

"వెళువుగానిలేబాబుచూస్తే... నీర్సంతో ఎక్కడో పడిపోయేట్టున్నావు. అందాక ఆ అరుగుమీద నడుం వాల్చు" అంది దిబ్బమ్మ.

అవును. తను వెళ్ళే స్థితిలో లేడు. కాసేపు నడుం వాల్చాలనే వుంది

దిబ్బమ్మ గేదెలు దగ్గరికెళ్ళి ఒకసారి వాటిని పలకరించి చేతులో మిరి వంట గదిలోకి వచ్చింది రెండు పొయ్యిలు వెలిగించి గబగబా ఒక గంటలో వంట చేసేసింది

వంట చేసేసి. మగత నిద్రలోకి జారిపోయిన నరిసిగాణి లేపింది. వాడు తుళ్ళి పడి లేచాడు. ఒళ్ళంతా వచ్చి నొప్పిగా వుంది. 'అ' అని చప్పుడు చేస్తూ ఆవలించాడు. బద్దకంగా చేతులు విరిచేడు. కళ్ళు నులుముకున్నాడు

చేతులు. ముఖం కడుక్కోమని నీళ్ళిచ్చింది దిబ్బమ్మ. నరిసిగాడికి ఏదో కలలో వున్నట్టే వుంది. కాళ్ళూ చేతులు కడుక్కొని వచ్చేడు ఎదు గా విస్తరిలో భోజనం! దిబ్బమ్మ మొగుడు ముగుతసాగా అందించాడు ఇంకేముంది

అడిగి అడిగి ఆప్యాయంగా వడ్డిస్తున్న దిబ్బమ్మ ముఖం కి ఎందుకో నరిసిగాడు చూడలేకపోయాడు కళ్ళనిళ్ళు తిరిగేయి. గతం గుర్తుకొచ్చింది

తను ఏ తండ్రికి పుటాడో తెలీదు. తల్లి జబ్బుతో పోవడం గుర్తుంది. గున్నయ్య కాఫీ హోటల్లో కప్పులుకడిగి. పొపలు రుబ్బి పదేళ్ళు చాకిరిచేసి వాడి దగ్గర డబ్బు దాచుకుంటె నీవు నా దగ్గర డబ్బేం దాయలేదు పో పొమ్మన్నాడు. తను పెళ్ళి చేసుకున్న లచ్చి ముగ్గురు



''అంబ పలుకు''

చిత్రం: ఎమ్. మోహన్ రెడ్డి, మేలుమాయి

పిల్లల్ని కన్న తర్వాత కొవ్వెక్కి ఎవడితోనో లేచిపోయింది! తనకన్నీ ఇలాంటి దెబ్బలే. మనిషి మంచితనంమీద నమ్మకం ఎప్పుడో పోయింది ఇక ప్రేమ దయ అనురాగం. ఆప్యాయత.... ఇవంటె ఎటువో. ఎలా వుంటాయో తనకి తెలీదు. కాని ఇప్పుడు.... తెలుస్తున్నట్లుగా వుంది.

"తిను బాబు."

"తింటాను తల్లీ. తింటాను" కళ్ళు తుడుచుకొని.... విస్తరిలో ఒక్క మెతుకు కూడా మిగల్చకుండా వూడ్చుకు తినేశాడు. వేళ్ళకి అంటుకున్న అన్నాన్ని నాలుకతో నాకేశాడు! చెంబుడు నీళ్ళుతాగి తృప్తిగా త్రేన్చేడు.

భుజంమీద తువ్వాలుతో చేతులు తుడుచుకొని... చేతులెత్తి దండం పెట్టి "వస్తాను తల్లీ" అన్నాడు.

దిబ్బమ్మ నవ్వింది. "అదేంటి బాబు! 20 రూపా లొద్దా, అన్నట్టు ఇరవయ్యేకాక రూపాయిన్నర ఒకటివ్వాలి!"

"ఒద్దు తల్లి. దయతో కడుపునిండా అన్నం పెట్టారు. అది చాలు. ఆ సల్లని సేయిగుండు 20 రూపాయలు కాతల్లి లచ్చ రూపాయిలు కూడా నిలబడలేవు తల్లీ. ఎన్నాళ్ళగానో రిక్షా తొక్కుతున్నాను. రిక్షా ఎక్కినోళ్ళంతా మనుసులేనని నేను అనుకున్న. కాని రిక్షా ఎక్కినోళ్ళెవలూ నన్ను మనిసికింద లెక్కెయ్యలేదమ్మ నన్ను మనిసిగా సూళ్ళేదమ్మా.... అవును

ఎందుకు సూడాల సూడాల్సినఅవసరమేటి. అలాగే నాకేట అవుసరం? ఒపుడి సోర్థం ఆడిది. ఒకడి బతుకు ఆడిది- అనుకున్న! ఇందాక అలానే అనుకున్న తల్లి.... కాని ఇప్పుడది తప్పని తెలుసుకున్నానమ్మా.... మనుసుల్లో మంచోళ్ళు. దయగల తల్లులు కూడా వుంటారని తెల్సుకున్నానమ్మా.... మిమ్మల్ని సూసినాక! అవు నల్లి. నన్ను మీరు మనిసిలా సూశారు. మీరు నాకు దేవతలా కనిపిస్తున్నారు" నరిసిగాడి కళ్ళు వర్షించాయి.

"పిచ్చోడివి! నాదేదో దయ. నన్నేదో దేవత అంటావుగాని నీ మంచితనమేటో. నీ గొప్పతనమేటో నీకు తెల్దు! ఎడారిలో. ఎండలో. ఎదురు గాలిలో.... రెండు గంటలపాటుపడ్డ నీ కష్టంకాడ. అదునుకి పిల్లకిచ్చిన జాంకాయకాడ. అదునుకి ఆకు దోనె నిండా నీ విచ్చిన నీళ్ళకాడ....నాను సేసిందేపాటి? నీవు చేసిన మేలుకి కొంతలో కొంతైనా ఋణవు తీర్చుకుందారని వొన్నం పెట్టనాను గాని... ఆ పాటి దానికే రుణం సెల్లిపోదు! సేసిన మేలుకి వొన్నం పెటడం గొప్పకాదయ్యా.... మేలు సెయ్యడమే గొప్ప! అంతేకాదు. ముందుగా ఇస్తిరాకు కష్టజీవికే ఎయ్యాలి. నాసెటి. ఎవలె నసరే.... దేవుడైనా సరే.... కష్టజీవిముందు తలొంచుకు నిల్చొని దండం ఎట్టాల".

ఇంతవరకూ దిబ్బమ్మ యింకా తినలేదని. ముందుగా తనకే పెట్టిందని నర్సిగాడికి తెలీదు!

దిబ్బమ్మ చిక్కంలోంచి డబ్బు తీసి యిచ్చింది.

రూపాయిన్నర ప్లస్ యిరవై యివ్వక తప్పదని డిమాండు చేసిన నరిసిగాడు ఆ డబ్బు తీసుకోడానికి సిగ్గుపడ్డాడు ఇరవయ్యే తీసుకొని రూపాయిన్నర జోలికి వెళ్ళగూడదనుకున్నాడు.

కాని దిబ్బమ్మ నరిసిగాడికిచ్చింది యిరవయ్యోకాదు, ఇరవై మీద వొకటి న్నరాకాదు.

పాతిక!

సేషనులో అర్ధరూపాయికోసం అరగంట బేరమాడిన దిబ్బమ్మ... "ఒరే! ఏం ఆశరా" అన్న దిబ్బమ్మ రూపాయిన్నర అడక్కుండా మొత్తం యేకంగా యిరవై-చేసుకో అన్న దిబ్బమ్మ వాడు ఏ డిమాండు చేయకుండానే పాతిక రూపాయ లిచ్చింది! తను యిచ్చినది వాడి కష్టానికి కట్టిన విలువకాదు....తనకు తోచినది!